

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 284 శనివారం 9 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-


Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తాం !

## బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం...: రేవంత్ రెడ్డి సవాల్

- ప్రజలు గెలిపించారు..
- మంచి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్న సీఎం
- ఎవరో గెలిపిస్తే కుర్చీలో ● కూర్చోలేదు...
- ప్రజలు గెలిపిస్తే అధికారంలోకి వచ్చామని వ్యాఖ్య
- బిడ్డ జైలుకు వెళితే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని వ్యాఖ్య
- మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం
- సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు
- సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు





మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

యాదాద్రి భువనగిరి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): మూసీ పునరుజ్జీవం చేస్తుంటే బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బుల్డోజర్‌కు అడ్డుపడతామని కొంతమంది చెబుతున్నారని... అలా వచ్చేవారు ఎవరో ముందుకు రావాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుల్డోజర్ ఎక్కిస్తామని.. ఆయనతోనే తొక్కిస్తామని... ఎవరు వస్తారో రావాలన్నారు.ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు

మిగతా 2లో.

# నీ మూసీ దాహానికి ఆగం..ఆగం

- మోకాలికి దెబ్బ తగిలితే..
- బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్: నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో.



# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

2లో.



# రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

: వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్

చంద్రచూడ్‌కు ఈరోజే చివరి పనిదినం

ఘనంగా వీడ్కోలు పలికిన సుప్రీం ధర్మాసనం

2లో.



# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

## కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్



బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేదు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు.

# స్కిల్ యూనివర్శిటీకి భూమి పూజ

రంగారెడ్డి జిల్లా, కం దుకూరు మండలం, మీర్‌ఖాన్‌పేట్ పరిధిలోని 57ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించే భ వనానికి ఎంఇఐఎల్ డైరెక్టర్ రవి పి రెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శివకుమార్



# ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తాం !

(మొదటి పేజీ తరువాయి)

. తమను ప్రజలే గెలిపించారని... కాబట్టి ఈ ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎవరో ఇస్తే మేం కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే ఈ పదవిలోకి వచ్చామన్నారు.బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందినీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని... మరి నల్గొండలో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంత దుఃఖం రావాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు బిల్లా-రంగాల వైపు ఉంటారా? ప్రజల కోసం పని చేస్తున్న తమవైపు ఉంటారా? చర్చ చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలను దోచుకోవడమే తెలుసునని ఆరోపించారు.
2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు లక్షలాదిమందితో పాదయాత్ర చేస్తానని ప్రతిపక్షాలు కలిసి రావాలని సవాల్ చేశారు. వాడపల్లి నుంచి పాదయాత్ర చేయాలన్న హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సీఎం అన్నారు. అందుకే జనవరి మొదటివారంలో తాను చేసే యాత్రకు బిల్లా, రంగాలు రావాలన్నారు.మూసీ ప్రక్షాళన వద్దంటే ప్రజలు వారి నడుంకు రాయి కట్టి నీటిలో ముంచుతారని మండిపడ్డారు. జనవరి మొదటి వారంలో యాత్రకు సిద్ధంగా ఉండాలని హరీశ్ రావు సహా విపక్షాలకు సూచించారు. నేటి యాత్ర ట్రైలర్



మాత్రమేనని... అసలు సినిమా జనవరిలో ఉందన్నారు. నదులను అనుసంధానం చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.
మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనార సింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు.
అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్
సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన**

**- తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ**

**- విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త):
నేలకొండపల్లిలోవిద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, అన్ని రకాల మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు.



గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు, భోజనం, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు తెలిపుతూ, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పాఠశాల/కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ, మంత్రి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలైన తమ దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోదించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఇక యాదాద్రి కాదు..యాదగిరి గుట్టనే

యాదగిరిగుట్ట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త):
ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను



ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

**: వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్**



న్యూఢిల్లీ, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త):
రేపటి నుంచి తాను సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం... అయితే తాను వృత్తిపరంగా మాత్రం చాలా సంతృప్తి చెందానని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ఆయనకు సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు ఘనంగా వీడ్కోలు పలికింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్‌కు ఈరోజు చివరి పనిదినం. ఆయన నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులైన విషయం తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గతంలోనే వెల్లడించారు. 2025 మే 13 వరకు సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగుతారు.

## నీ మూసీ దాహానికి ఆగం..ఆగం

(మొదటి పేజీ తరువాయి)

నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు.
అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు.“మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

## స్కిల్ యూనివర్శిటీకి భూమి పూజ




కందుకూరు: నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీకి ఎంఇఐఎల్ సంస్థ (మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ లిమిటెడ్) ప్రతినిధులు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా, కం దుకూరు మండలం, మీర్‌ఖాన్‌పేట్ పరిధిలోని 57ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించే భ వనానికి ఎంఇఐఎల్ డైరెక్టర్ రవి పి రెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శివకుమార్ స్థానిక అధికారులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, ఎంఇఐఎల్ డిపిఎ కృష్ణారెడ్డి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం జరిగిందని అన్నారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవం నాటికి తొలిదశ భవనాల నిర్మాణం పూర్తిచేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ భవనం అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యావరణహితంగా నిర్మాణానికి రూపకల్పన చేశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సిఎం రేవంత్ రెడ్డి ఆగస్టులో భూమి పూజ చేశారని తెలిపారు. యూనివర్సిటీ భవనాల డిజైన్లు ఖరారు కావడంతో పనులు చకాచకా నిర్వహించేందుకు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ యూనివర్సిటీ నిర్మాణం వలన విద్యార్థులకు అధునాతన బోధన సౌకర్యాలతోపాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడానికి క్యాంపస్, అకడమిక్ భవనాలు, వర్క్‌షాప్‌ల నిర్మాణం జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఐఎల్ సంస్థ సభ్యులు, స్కిల్ యూనివర్సిటీ అధికారులు, స్థానిక జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసిన వేమీరెడ్డి కృష్ణారెడ్డి







తల్లాడ, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు తల్లాడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో భాగంగా కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వేమీరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దుప్పట్లు పంపిణీ చేశారు. వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరు లక్ష్మారెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి, వేమిరెడ్డి నర్సిరెడ్డి, రెడం కృష్ణారెడ్డి, భూమిరెడ్డి, వేమిరెడ్డి సీతారామరెడ్డి, గొడుగునూరు శ్రీనివాసరెడ్డి, గరిడేపల్లి రాము, రేగళ్ల శ్రీనివాసరావు, షేక్ బికారి షేక్ మదర్, వేమిరెడ్డి బసిరెడ్డి, నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గొడుగునూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు తగ్గింపు తదితర మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, అధిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము



తల్లాడ, నవంబర్ 8,(జర్నలిలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తల్లాడ పట్టణ కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు తగ్గింపు తదితర మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి, ఐనాల నరసింహారావు, మొక్కా బసవయ్య, బీసీ నాయకులు రావుల గోపి గౌడ్, గుజ్జర్లపూడి చింటూ, రాగం రమణ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన పనులకు శంకుస్థాపనలా..?

## - తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి



వర్ధన్నపేట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్లో శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాలరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని చెప్పారు. ఆరు గ్యారెంటీల అమలును అటుకెక్కించి హైడ్రా, మూసీ పునరుజ్జీవం పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరమైనా ఆరు గ్యారంటీలు ఇవ్వడానికి చేతకావడం లేదన్నారు. ఆరు గ్యారంటీలు ఎందుకు ఇవ్వరని, ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేర్లు మార్చిందన్నారు. ఏ ఒక్క పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. కుడి చేతితో ఇచ్చి, ఎడమ చేతితో లాక్కోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి అన్నారు. పరిపాలన సజావుగా నడపటం చేతకావడం లేదని ఒప్పుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు 24 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నాటి ప్రభుత్వం ఇచ్చిన నిధులను, పనులనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టినట్లు చెప్పుకొని, శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. పంటకు 500 మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని, ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదని దుయ్యబట్టారు. గ్రామాల్లో వేసే శిలాఫలకాలు గ్రామాల్లో వేయకుండా, గ్రామాల్లోకి వెళ్లకుండా పట్టణంలో శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామాల్లో 15 మహిళా సమైక్య భవనాలు, కుల సంఘాల భవనాలకు గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదని తెలిపారు. కేఎన్ఆర్ సహకారంతో సీఎస్సార్ నిధుల నుండి వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి, నిధులు మంజూరు చేసి, పనులు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావచ్చిన ఒక్క పింఛన్ కూడా కొత్తది ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసేందుకు, స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుటుంబ సర్వే చేపట్టిందని ఆరోపించారు. 75 ప్రశ్నలతో సర్వే చేయడం అంటే ప్రజలను వేరు చేసేందుకా? లేక ప్రజలకు లబ్ది చేకూరెందుకాని ప్రశ్నించారు. కుటుంబ సర్వే ద్వారా ప్రజల ఉద్దేశాలను మార్చాలని, ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు పెంచికాల కుమారస్వామి, పూజారి రఘు, పిట్టల రాజు, ఐత ఎల్లయ్య, పస్తం రాజు, మన్నూరు సోము, కొండేటి సుధాకర్, ఎండీ రహీమ్, వసంత్ నాయక్, రాము నాయక్, రామన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దైవారాధన తోనే మానసిక ప్రశాంతత

## - ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

## - మైలారం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ.



రాయపర్తి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని కోరారు. గ్రామ దేవత పునర్నిర్మాణ పనులు తన ఫౌండేషన్ ద్వారా నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు ముదిరాజ్ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమారస్వామి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బోయిని కుమార్, యాకయ్య, వెంకటయ్య, పరుపాటి రాజిరెడ్డి, కోలా అనిల్, వెంకటయ్య, భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

## - మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, విప్లవాత్మకమైన ఆలోచనలతో బీఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని వికాసవంతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టి, పేదవర్గాల ప్రజలకు చేరువయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మైహముద్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి అఫ్రోజ్, చిర్ర మల్లయ్య, నరసింహమూర్తి, ఇల్లందుల భగవాన్, గారే బిక్షపతి, ఉల్లెంగుల నర్సయ్య, గూగులోత్ విజయ్, కోతి కళ్యాణ్, ఉబ్బని నవీన్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?

## : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): తప్పు చేస్తే పెద్దపెద్ద వాళ్లే జైలుకు వెళ్లారు... ఇక కేటీఆర్ ఎంత? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమెరికాలో చదువుకున్న కేటీఆర్కు కనీసం బుద్ధి లేదన్నారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవితకు బెయిల్ వస్తుందని ముందే తెలియడంతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర సభలో కోమటిరెడ్డి...సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను మూసీ నది పక్కన చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర ముగిసిన అనంతరం నాగిరెడ్డిపల్లిలో జరిగిన బహిరంగ సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు ఉద్యమం సమయం నుంచి నాటకాలు ఆడుతూనే ఉన్నారని మండిపడ్డారు. ఉద్యమం సమయంలో తనకు అగ్గిపెట్టె దొరకలేదని హరీశ్ రావు అన్నారని... ఆ రోజు మనం నమ్మి ఉండవచ్చు... కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే డోజర్లకు అడ్డం పడతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని... అలా వస్తే వారి మీది నుంచి డోజర్లను పోనిస్తామని హెచ్చరించారు. తనను జైలుకు పంపిస్తే యోగా చేసి, పాదయాత్ర చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్యానించారు. పదేళ్లు సమయం ఇచ్చినా మూసీని ప్రక్షాళన చేయని బతుకు ఎందుకని ధ్వజమెత్తారు.

# కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు: హరీశ రావు



హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని... సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం దొనరగ బట్టము కట్టిన వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!' అంటూ పద్యాన్ని కూడా రాసుకొచ్చారు. ఇది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు.రేవంత్ రెడ్డి తప్పుమీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్నారని, ఆయన తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నీ పుట్టిన రోజు నాడు... తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదన్నారు. మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని... నీ వంకర బుద్ధి మారదని అన్నారు.నీలాగా చిల్లరగా మేం మాట్లాడలేమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. నీ దోపిడీని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మానుకొని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. నిరంకుశత్వాన్ని మానుకొని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టు బాటు ధర లభిస్తుంది

## - వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టు బాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులంతా కొనుగులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, మహేందర్ రెడ్డి, ఏసీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూక్యా సమ్మయ్య, గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, ఇల్లందుల భగవాన్, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఉబ్బని నవీన్, పీరని ప్రవీణ్, యాకుబ్, సీపే రాము తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



రాయపర్తి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని కొండూరు, కోలన్ పల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోలన్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ యాదగిరి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఆవుల కేశవరెడ్డి, పెండ్లి ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల సంఘం మండల అధ్యక్షులుగా గబ్బెట కొమురయ్య ఎన్నిక

**- శాలువాతో సన్మానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బేట కొమురయ్య ఇటీవల తాపీ సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైనారు. శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పారుపటి శ్రీనివాస్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, గుడెల్లి వెంకటయ్య, ముదిరాజ్ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా హార్వెస్టర్లు వరికోతపై అవగాహన కలిగిఉండాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



వరంగల్ బ్యూరో, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరికోత యంత్రం యజమానులతో (హార్వెస్టర్లతో) శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండిపోయాక మాత్రమే వరి కోతలు చేపట్టాలని హార్వెస్టర్లకు సూచించారు. మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారూలచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, రైతులు పండించిన వరి పంట కోతకు ఎప్పుడు వస్తాయనే విషయంపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు నిర్ధారించి, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధను ఆదేశించారు.రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ ఇంచార్జీ డిఆర్వీ విజయలక్ష్మీ, ఆర్డీవో జి.లక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, డియంవో సురేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో సమీక్ష

**- రైతుల సూచన మేరకు నివేదిక సమర్పించాలి**

**- తహశీల్దార్ నాగేశ్వర్ రావును ఆదేశించిన జిల్లా కలెక్టర్**



వరంగల్ బ్యూరో, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వరంగల్జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, సంబంధిత అధికారులతో పాటు ఎయిర్ పోర్ట్ నిర్మాణంనకు భూసేకరణలో భాగంగా రైతులతో అభిప్రాయ సేకరణలో భాగంగా గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లి రైతులు భూమి కోల్పోయిన రైతుల అభిప్రాయాలను స్వీకరించి, సలహాలు సూచనల మేరకు నివేదికలు సమర్పించాలని సంబంధిత తహశీల్దార్ నాగేశ్వర్ రావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్, డిఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏడి సర్వే ల్యాండ్ అధికారి దేవరాజ్ తదితర సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు రైతులు అలవర్చుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు పొందాలి**

**- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి**



వర్ధన్నపేట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేస్తే, ఆర్థికాన్ని పెంపొంచుకోవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన రైతు తక్కల్లపెళ్ళి సత్యనారాయణ ఆయిల్ పామ్ క్షేత్రంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించి, రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని అన్నారు. నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారి వెంట రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం సతీష్, నారాయణ్, హెచ్ఓటీ రాకేష్, ఫీల్డ్ ఆఫీసర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దొరల నియంత పాలనను అనగదొక్కిన నాయకులు సీఎం రేవంత్ రెడ్డి

**- వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్**



వర్ధన్నపేట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఎంతో అణచివేతకు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు రేవంత్ రెడ్డి ఎంతో మనోధైర్యం కల్పించారని అన్నారు. నేడు రేవంత్ రెడ్డి దొరల నియంత పాలనను అనగదొక్కి, ప్రజా నిర్ణయంతో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రేవంత్ రెడ్డి చేసిన సేవలు ఎంతో హర్షనీయమని కొనియాడారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను తప్పక నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు బచ్చు గంగాధర్ రావు, కర్ర మాలతి రెడ్డి, నాయకులు మహ్మద్ అఫ్సర్, చిదురాల కుమారస్వామి, వడ్లకొండ ఎల్లగౌడ్, బండి కుమార్, శివరాత్రి వెంకటనర్సు, మంజూర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక,సాంస్కృతిక సేవారత్న అవార్డు దక్కించుకున్న అంజనీ కుమారి




హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ప్రముఖ సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారి ప్రతిష్టాత్మకమైన సాంఘిక, సాంస్కృతిక సేవారత్న అవార్డు దక్కించుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభలో పి సుశీల సంగీత విభావరి 153వ, ఎపిసోడ్ జరుగుతున్న సందర్భంగా బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామోజీ దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా సాంఘిక, సాంస్కృతిక సేవారత్న అవార్డును ప్రముఖ సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారి అందుకున్నారు. అమితాబ్ బచ్చన్ రేఖా పుట్టినరోజు సందర్భంగా ప్రకటించిన అవార్డులలో భాగంగా పీవీపీ అంజనీ కుమారికి సాంఘిక,సాంస్కృతిక సేవారత్న అవార్డును నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అంజనీ కుమారి మాట్లాడుతూ శ్రీ బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీరామోజీ దైవాజ్ఞ శర్మ అంటే సాంఘిక, సంగీత, సాహిత్య కుటుంబ వ్యవస్థ అన్నారు. క్రమశిక్షణ కలిగిన వ్యక్తి, వారి కుటుంబం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. రామోజీ కొత్తవాళ్లకు మంచి ప్లాట్ ఫామ్ ఇస్తూ, గాయని, గాయకులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సామాజిక సేవా రంగంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, కొత్త వారిని ప్రోత్సాహిస్తూ అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. తమ కుటుంబంలో సభ్యురాలిగా భావించి, సేవా కార్యక్రమాల్లో తనకు అవకాశం కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ అనేక మంది డబ్బు కోసం కార్యక్రమాలు చేస్తుంటారని, రామోజీ మాత్రం సమాజాన్ని చైతన్యం చేసే విధంగా కొత్త ప్లాట్ ఫామ్ ఇస్తూ, నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతమైన ఆశయాలు కలిగిన రామోజీ, న్యాయ విభాగంలో ఉద్యోగం చేస్తూ, సమాజ సేవలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, అలుపెరుగని బహు దూరపు బాటసారిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. తన చేతుల మీదుగా అంజనీ కుమారికి అవార్డు అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో గాయని, గాయకులు తమ పాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో గాయని, గాయకులు రామలక్ష్మి, నాగమణి, కుమారి అనురాధ, వెంకటలక్ష్మి, సిరి, సుబ్రహ్మణ్యం, అనురాధ, గోవింద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ ఆర్డీఓను కలిసిన సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యులు




హన్మకొండ, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): సీనియర్ సిటిజన్స్ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కన్వర్జెన్సితో పని చేద్దామని, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు ద్వారా వృద్ధులకు మరిన్ని సేవలు అందిద్దామని హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ అన్నారు. శుక్రవారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం అద్యక్షులు డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళలు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, వారితో పలు అంశాలపై చర్చించారు. జిల్లాలోని ట్రిబ్యునల్ కోర్టుకు వస్తున్న కేసులు ఇప్పటి వరకు పని చేసిన తీరును డాక్టర్ అనితా రెడ్డి వివరించారు. ఇక ముందు పని చేయాల్సిన విషయాల గూర్చి చర్చించుకోవడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ చేత నడపబడుతున్న సీనియర్ సిటిజన్స్ మాసపత్రికను ఆర్డీఓ రమేష్ కు అందజేశారు. రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తకు తగిన గుర్తింపు

**- అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు**



వర్ధన్నపేట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాద్యతలు చేపట్టిన నరకుడు వెంకటయ్యకు శుక్రవారం బిల్రు సురేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ మోసం చేయదని, అర్హతను బట్టి ప్రాదాన్యత ఉంటుందని ఇదొక నిదర్శనం అన్నారు. పార్టీ బలోపేతం కోసం అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొని, అహర్నిశలు పార్టీ కోసమే పని చేసిన నరుకుడు వెంకటయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్తల్లో మరింత నూతన ఉత్సాహం పెరిగిపోతుందాన్నారు. ఈ అవకాశాన్ని సీనియర్ కార్యకర్తకు కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలటి రాజు, విన్నమల వెంకటేష్, రమేష్, రవి కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**- సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**




వర్ధన్నపేట, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం యాదగిరి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. భువనగిరిలోని యాదాద్రిలో నూతనంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నరుకుడు వెంకటయ్య నియమితులైనారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మహ్మద్ చోటు, నాంపల్లి రవి, తీగల సునీత, కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, గజ్జెల సదయ్య, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, వలి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు నకిలీ జర్నలిస్టులు..?

# ఎవరు అసలు జర్నలిస్టులు..?

వరంగల్ బ్యూరో, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): సమాజంలో నీతి నిజాయితీ వీడకుండా, నిజాన్ని నిర్భయంగా వ్రాసేవారంతా నిఖార్సయిన జర్నలిస్టులేనని మానసాని కృష్ణా రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలే అజెండాగా ప్రభుత్వాలకు తెలిజేసే విధంగా వార్తలు రాసేవారంతా నిజమైన విలేకర్లేనని అన్నారు. జర్నలిజం అంటే నిజానికి రంగులు, హంగులు అక్కర్లేదని చెప్పారు. నిజాన్ని చిత్తు కాగితం మీద రాసినా పాఠకుల ఆదరణ ఉంటుందని వివరించారు. ఈ విషయం అనేక సందర్భాల్లో నిరూపితమైన సంగతి గుర్తు చేశారు. జర్నలిజానికి రంగులు, హంగులతో పాటు వివక్షతలు ఉండవన్నారు. ప్రజలకోసం పనిచేసేవారంతా పాత్రికేయుల్కైనప్పుడు చిన్నా, పెద్ద అనే తారతమ్యం ఏమాత్రం ఉండదన్నారు. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే ఇటీవల కొందరు అవగాహనలేని వారు నకిలీ జర్నలిస్టుల మీద చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు తెగ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భంలో నిజమైన జర్నలిస్టులంటే ఎవరు? నకిలీ జర్నలిస్టులంటే ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాల్సిందే అన్నారు. కార్పోరేట్ మీడియా, ప్రజా మీడియా, డిజిటల్ మీడియా ఏదైనా కావొచ్చు ఆ సంస్థలో పనిచేసే వారంతా నిజమైన విలేకర్లే అవుతారు. ఆ సంస్థలు ఇచ్చే ఐడి కార్డులు కల్గిన వారంతా ఏ వార్తనైనా కవర్ చేయాల్సిన భాధ్యత ఏర్పడుతుందన్నారు. అనుమతి ఉన్న ఏ సమావేశాలకైనా హాజరుకావచ్చని అన్నారు. ఇక ఓ వ్యక్తి తను పని చేయకుండా, ఏదో ఒక మీడియా సంస్థ ఐడీ కార్డును తనే స్వయంగా ముద్రించుకుని, సమాజంలో విలేకర్లమంటూ తిరిగితే వారు తప్పక నకిలీ విలేకర్లే అవుతారు. అంటే తను పనిచేయకుండానే ఆ సంస్థ ఐడీ కార్డు తనే ముద్రించుకుని, ఆ సంస్థ విలేకరిని అంటూ సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని నకిలీ విలేకరి అంటారు. ఇక్కడ అతి ముఖ్యమైన విషయాన్ని ప్రతీ ఒక్కరూ అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు. దేశంలో ఎంత పెద్ద మీడియా సంస్థ ఐడీ కార్డు కల్గి ఉన్నా, ఆ సంస్థలో అతిపెద్ద హెూదాలో పనిచేసే జర్నలిస్టు అయినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షార్హుడే అవుతారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికి చిన్న, పెద్ద మీడియాలని తేడా ఉండదు కదా అన్నారు. ప్రతీ వ్యవస్థలో లోపాలున్నట్లు చిన్న, పెద్ద మీడియాల్లో కూడా లోటు పాట్లుంటాయి. చిన్న మీడియాల్లో పని చేసే వారంతా చెడ్డవారు కాదు.. పెద్ద మీడియాల్లో పని చేసే వారంతా మంచి వారు కాదు. మంచీ చెడులనేటివి అన్ని సంస్థల్లో ఉంటాయన్న వాస్తవాన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టు బ్లాక్ మెయిలింగుకు పాల్పడితే చట్ట ప్రకారం అది నేరమే అవుతుంది. అక్రిడేషన్ ఉన్నంత మాత్రనా తప్పు ఒప్పు అయిపోదన్నారు. నేరం ఎవరు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని వివరించారు. ఇక నకిలీ విలేకరి అనే విషయానికొస్తే ఈ ప్రస్థావనను కొందరు పదేపదే తీసుకరావడం వెనక పెద్ద కుట్రే దాగి ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఇన్నాళ్ళూ కొన్ని జర్నలిస్టు వర్గాలు, మీడియా ప్రతినిధులు సిండికేట్‌గా ఏర్పడి తాము రాసిందే జర్నలిజం, తాము చెప్పిందే వేదం అనే ధోరణితో మొత్తం వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజ్యమేలారు. ఇప్పుడు దేశ, రాష్ట్ర జనాభా పెరిగింది. సమస్యలు పెరిగాయి. పత్రికలు, మీడియా సంస్థలు పెరిగాయి. జర్నలిస్టులు పెరిగారు. ఇక్కడే అసలు సమస్య మొదలయిందన్నారు. ఇన్నాళ్ళూ సిండికేట్ పాత్రికేయ రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా చెలాయించిన వారి పలుకుబడి, పరపతి, ఆర్థిక వనరులకు గండిపడుతూ పోటీ ఏర్పడింది. ఇక ఏం చేయాలో పాలుపోక మేమే అసలు



**సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి**

జర్నలిస్టులం మిగతా వారు నకిలీ విలేకర్లు అంటూ వివిధ సంస్థల్లో అధికారికంగా జర్నలిస్టులుగా ఉన్న వారి మీద విషపు ప్రచారాన్ని మొదలు పెట్టారు. వివిధ మీడియాల ఐడెంటిటీ కార్డులు అధికారికంగా ఉన్న వారు నకిలీ విలేకర్లు ఎలా అవుతారో ప్రెస్‌క్లబ్ పెద్దలే బాదులివ్వాలని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాల మేధావులు ఇట్టి విషయమై సమాధానం చెప్పాలన్నారు. ఇక వార్తల్లో మంచీ చెడుల సంగతి మాట్లాడాల్సి వస్తే పెద్ద పత్రికల్లో వచ్చేవన్నీ మంచి వార్తలని, చిన్న పత్రికల్లో వచ్చే వార్తలన్నీ నాసిరకమని ప్రచారం చేసే వారిది అవివేకమే అవుతుందన్నారు. ఎందుకంటే ప్రజా సమస్యలే అజెండాగా వార్తలను ప్రచురితం చేసేవన్నీ ప్రజా మీడియాలే, ఇక రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఏర్పడిన మీడియాల్నీ పార్టీ మీడియాలే, మరి ప్రస్తుతం ఉన్న పెద్ద మీడియాల్లో నూటికి తొంభైశాతం పార్టీ మీడియాలే, పార్టీ మీడియాల్లో ఆయా పార్టీల ప్రయోజనమే ప్రథమ ప్రాధాన్యంగా ఉంటుందన్నారు. మరి ఈ విషయాన్ని మరచి మేమే పెద్ద జర్నలిస్టులం ప్రెస్‌క్లబ్ ల పెద్దమనుషులం అంటూ జబ్బలు చరుచుకుని విర్రవీగేవారికి ఒక్కసారి వారు ఏ మీడియాల్లో పనిచేస్తున్నామో, ఎవరి కోసం పనిచేస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అప్పుడే చిన్న,పెద్ద అంటే ఏంటో అర్థమవుతుందని సూచించారు. అందుకే మరోమారు చెప్పేదేంటంటే కార్పోరేట్ మీడియాలు, పార్టీ మీడియాల్లో పని చేసే వారు ఆకాశం నుంచి ఏం ఊడిపడలేదు. వారు కూడా సామాన్య పాత్రికేయులే ఈ విషయాన్ని మరచి మేం అహా..ఒహెూ..అంటూ మిడిమిడి జ్ఞానంతో విర్రవీగితే కాలగర్భంలో కల్సిపోక తప్పదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ప్రెస్‌క్లబ్ లో కొందరి అహంకార వైఖరితో పోటీ పడి ప్రెస్‌క్లబ్ లు ఏర్పడుతున్నాయి. మితిమీరిన నియంతృత్వంతో వ్యవహరించే జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలు కనుమరుగవుతున్నాయి. ప్రస్తుతం పోటీ జర్నలిస్టు సంఘాలు ఎన్నో ఏర్పడుతున్నాయి. ఏక ఛత్రాధిపత్యానికి కాలం చెల్లిందన్నారు. ఇక ఈ పరిస్థితుల్లో చేసేది ఏమీ లేక నకిలీ జర్నలిస్టులని ఒక విష ప్రచారాన్ని సాటి పాత్రికేయుల మీదే చేస్తూ, నకిలీ విలేకర్ల మీద చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కి ఫిర్యాదులు చేయడం చూస్తే వారి పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజా సమస్యలను మరచి పైరవీలు, సిండికేట్లు, దసరా మామూళ్ల కోసం, సారా దుకాణాలకు లిస్టులు పంపించడాలు వంటి చేయకూడని పనులు చేసుకుంటూ, మేం పెద్ద జర్నలిస్టులం మిగతా వారంతా నకిలీ జర్నలిస్టులని ఊరూర తప్పుడు ప్రచారం చేపట్టేవారు ఎంతటివారైనా నీతిమాలినవారే అవుతారని అభిప్రాయ పడ్డారు. అలాంటి వారికి బరాబర్ కలంతో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

**అజ్ఞానంతో విష ప్రచారం చేస్తున్నవారికి ఇప్పటికైనా సమయం మించిపోలేదు..**

మేము మాత్రమే జర్నలిస్టులం మిగిలిన వారంతా నకిలీ జర్నలిస్టులు అంటూ విష ప్రచారం చేస్తున్నావారికి ఇప్పటికీ సమయం మించిపోలేదని వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) జర్నలిస్టులు సూచిస్తున్నారు. ఇతరులను అవమా నించే దురాలోచనలు మార్చుకోవాలి. ప్రస్తుతం సొసైటీలో ఆన్లైన్ పత్రికలు, చానల్ల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. తప్పుడు ప్రచారం చేసే క్రమంలో కాస్త ఆలోచించి మాట్లాడడం అలవర్చుకోవాలి. ఎవరు జర్నలిస్టులుగా వ్యవహరించినా.. వార్త రూపంలో ప్రజలకు సమాచారం తెలియజేసే విధంగా పనిచేస్తున్నామే తప్ప..! మరొకటి లేదన్న నిజాన్ని గ్రహించలేనప్పుడు దుష్ప్రచారం చేసే వారిని ఏమనాలో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెబుతున్నారు. బాధ్యతగల వృత్తిలో గుర్తింపు కలిగి పనిచేస్తున్న జర్నలిస్టులలో నకిలీ విలేకరులని కొంతమంది అజ్ఞానులు మాట్లాడుతున్నారు. ముందస్తుగా వారు గుర్తించాల్సిన విషయం ఏమిటంటే ఆన్లైన్ మీడియా విభాగంలో పనిచేసే వారంతా ఇతర సర్కులేషన్ పేపర్లు, చాటిలైట్ ఛానల్ లో సంవత్సరాల తరబడి బాధ్యతగా విధులు నిర్వర్తించి, తప్పుకున్న వారేనని తప్పుడు ప్రచారం చేసేవారు గుర్తించుకోవాలి. ఇలాంటి విష సంస్కృతి ఇంకా కొనసాగితే ఊరుకునే ప్రసక్తే లేదు. రాష్ట్రవ్యాప్తంగా బాదింపబడుతున్న జర్నలిస్ట్ సోదరులను ఐక్యం చేసుకొని విర్రవీగుతున్న వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మండిపోతున్న వంటనూనెలు

## రోజురోజుకూ పెరుగుదల - దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ప్లవర్ ఆయిల్ రూ. 110-115 లకు ఉండగా ప్రసుత్తం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ప్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ప్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల నుంచి రూ. 210 ల వరకు,



పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతే కాకుండా 15 లీటర్ల సన్‌ప్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాలనుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు.నూనె గింజలు, పామాయిల్ పంటల సాగును సబ్సిడీతో ప్రోత్సహించాలి

మన దేశం 95 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. కారణం మనదేశంలో రైతులు నూనె గింజలను పండించకుండా పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలను మాత్రమే పండిస్తున్నారు. నూనె గింజలకు మద్ధతు ధర ఎక్కువగా నిర్ణయించి, రైతులకు విత్తనాలను, ఎరువులను సబ్సీడీపై అందించి నూనె గింజలు, పామాయిల్ సాగును ప్రోత్సహిస్తే ధరలు ఇక్కడ తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే నూనెల ధరలను నియంత్రించ లేము. నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుంది. ప్రభుత్వాలు ఇకనైనా నూనె గింజల సాగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులు కృషి చేయాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులు కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దిశా కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మైనారిటీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు అనేక రాష్ట్రాల్లో సరైన రీతిలో అమలు కావడం లేదని..అంగన్‌వాడీ స్కూళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్మాణానికి భూమి కొరత నెలకొందన్నారు.
"నగరంలో మురికివాడలు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి. దిశా కమిటీ సమావేశంలో అనేక విషయాలపై చర్చించాం. ప్రతి మూడు నెలలకోసారి పథకాల అమలు, కార్యక్రమాలపై అధికారులంతా సమీక్షించుకోవాలి. తెలంగాణలో 70-80 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది. అయినా, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్లకు నిధుల కొరత వేధిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు నగర పరిసర ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలి. రాష్ట్రంలో స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ మూతబడే పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలి" అని కిషన్‌రెడ్డి సూచించారు.రేపటి నుంచి పంట కొనుగోలు కేంద్రాలను తెలంగాణ బీజేపీ సందర్శించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా వడ్లు, పత్తి కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు పరిశీలించనున్నాయి. 9, 11, 13 తేదీల్లో రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో పంట కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు పరిశిలించనున్నారు. రేపు(శనివారం) ఉమ్మడి నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ బృందాలు పర్యటించనున్నాయి.రేపు(శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి, సూర్యాపేటలో లక్ష్మణ్, ఆదిలాబాద్‌లో యేలేటి మహేశ్వర్ రెడ్డి బృందాలు.. 11న కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం జిల్లాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను బీజేపీ బృందాలు సందర్శించనున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ బృందాలు కొనుగోలు కేంద్రాలను పరిశిలించనున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో డీకే అరుణ, వరంగల్ జిల్లాలో ఈటల రాజేందర్, మెదక్ రఘునందన్ రావు, ఖమ్మం కాటిపల్లి వెంకట రమణారెడ్డి బృందాలు పరిశీలించనున్నాయి. 13న నిజామాబాద్ జిల్లాలో పంట కొనుగోలు కేంద్రాలను ధర్మపురి అరవింద్ బృందాలు సందర్శించనున్నాయి.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని హైకోర్టుకు తెలిపారు.



అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ విచారణకు అర్హమైనది కాదన్నారు. అనర్హత పిటిషన్లపై సభాపతి సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందే అన్నారు.ఈ సందర్భంగా పలు కోర్టుల తీర్పులను మోహన్ రావు ప్రస్తావించారు. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు.

# శ్రీశైలం - విజయవాడ మధ్య సీ ప్లేన్ ట్రయిల్ రన్ సక్సెస్

## చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం కానున్న సర్వీస్ లు

అమరావతి నవంబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ఏపీలో తొలిసారిగా సీ ప్లేన్ సర్వీస్ లు ప్రారంభం కానున్నాయి.. విజయవాడ నుంచి శ్రీశైలంకు ఈ సర్వీస్ లు నడవనున్నాయి.. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను సర్వీస్ లు సీఎం చంద్రబాబు రేపు శ్రీశైలంలో లాంచనంగా



ప్రారంభించనున్నారు.. ఈ నేపథ్యంలో నేడు విజయవాడ పున్నమి ఘాట్? నుంచి శ్రీశైలం జలాశయానికి సీప్లేన్ విమానం ట్రైల్ రన్ నిర్వహించారు. విమానం సక్సెస్ ఫుల్ గా ల్యాండైంది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టి వద్దకు సీ ప్లేన్ చేరుకుంది. ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, టూరిజం, ఎయిర్ ఫోర్స్ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ నిర్వహించారు.సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ చుట్టే భారీ పోలీస్?భద్రత ఏర్పాటు చేశారు. శ్రీశైలం అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పట్టాయి. శ్రీశైలం రిజర్వాయర్? లో ఎన్డీఆర్?ఎఫ్? బృందాలు, పోలీసు బలగాలు హై స్పీడ్ ఇంజన్ బోట్లతో రెస్క్యూ టీమ్ అప్రమత్తమైంది. సీఎం శ్రీశైలం పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ .. బాంబు స్క్వాడ్ బృందాలు శ్రీశైలానికి చేరుకున్నాయి. సీఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు జెసి విష్ణు చరణ్, ఏఎసెల్ బృంద అధికారులు పర్యవేక్షించారు.



# ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

# కియారా అద్వానీ హొయలు


తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఎవరూ సపోర్టు చేయరు


## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్

నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఏదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఏదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.



# ప్రభాస్ - హొంబలే ఫిల్మ్స్.. సర్ ప్రైజ్ ఇచ్చారుగా

ఇండియన్ సినిమా చరిత్రలో మరో కీలక ఒప్పందం కుదిరింది. భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ముందున్న హొంబలే ఫిల్మ్స్, ఇండియన్ సూపర్ స్టార్ ప్రభాస్‌తో మూడు బిగ్ ప్రాజెక్టుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం పరిశ్రమలో ఎప్పుడూ చూడని రీతిలో హాట్ టాపిక్ గా మారింది. సలార్ 2 ఉండదనే ఊహాగానాలులకు ఎండ్ కార్డ్ పెట్టిన మేకర్స్ అఫీషియల్ గా క్లారిటీ ఇచ్చేశారు. సలార్ పార్ట్ 2 తో ప్రారంభమై, మరో రెండు భారీ ప్రాజెక్టులను వెంటవెంటనే పూర్తి చేసేలా ఈ ఒప్పందం కుదిరింది. దీనితో ప్రభాస్, హొంబలే ఫిల్మ్స్ ఇద్దరికీ ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రభాస్ ప్రస్తుతం సలార్ పార్ట్ 2, రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2 మరియు ఫౌజీ లాంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్దంగా ఉన్నాడు. ఇండియన్ సినిమా పరిశ్రమలో అన్ని భాషల్లో కూడా స్టార్ స్టేటస్ కలిగిన హీరోలలో ప్రభాస్ టాప్ లో ఉండడమే కాకుండా, అన్ని భాషల్లో కూడా మంచి హిట్ సినిమాలు ఇవ్వగలిగిన ప్రత్యేకత అతనిది. ఈ విప్లవాత్మక ఒప్పందం అతని కెరీర్‌లో మరో మైల్ స్టోన్ అని చెప్పవచ్చు హొంబలే ఫిల్మ్స్ ఇప్పటికే కేజీఎఫ్, కాంతార, సలార్ 1 వంటి చిత్రాలతో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థగా పేరుపొందింది. ఇప్పుడు కేజీఎఫ్ 3, కాంతార 2 వంటి ప్రాజెక్టులతో పాటు, ప్రభాస్‌తో కుదిరిన మూడు చిత్రాల ఒప్పందంతో ఆ సంస్థ ఊహించని స్థాయిలో ముందుకు సాగుతోంది. హొంబలే నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ ఈ ప్రాజెక్టును గురించి మాట్లాడుతూ, "సరిహద్దులను దాటి, ప్రతి ప్రేక్షకుడిని మెప్పించే కథలు చెప్పడం మా లక్ష్యం. ప్రభాస్‌తో ఈ భాగస్వామ్యం తరం తరాల పాటు గుర్తుండిపోయే సినిమాలను సృష్టించడంలో మాకు తోడ్పడనుంది" అని చెప్పారు. ఈ కాంబినేషన్లో మొదలవుతున్న సలార్ పార్ట్ 2 చిత్రంతో ప్రభాస్, హొంబలే ఫిల్మ్స్ తమ అభిమానులను కొత్త దశలోకి తీసుకువెళ్లనున్నారు. సలార్ పార్ట్ 1తోనే భారీ విజయం సాధించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ప్రభాస్ తో మరో సినిమా ఏమిటనేది త్వరలోనే క్లారిటీ రానుంది. నీల్ దర్శకత్వంలో కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 వంటి చిత్రాలు ఏ స్థాయిలో సక్సెస్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక వాటితోనే హొంబలే ఫిల్మ్స్‌కు విపరీతమైన పేరు తెచ్చారు. ఇప్పుడు సలార్ 2తో ప్రేక్షకులకు మరో అద్భుతమైన అనుభవాన్ని అందించేందుకు సిద్ధమవుతున్నారు. హొంబలే ఫిల్మ్స్ అన్ని భాషల్లో హిట్ సినిమాలను అందించడంలో అగ్రగామిగా నిలిచింది. కేజీఎఫ్, కాంతార వంటి కన్నడ చిత్రాలు, సలార్ వంటి తెలుగు చిత్రాలు, రఘు తాత తమిళ్‌లో, ధూమం మలయాళంలో సక్సెస్ సాధించాయి.




# మట్కా.. అందరి ఫోకస్ వరుణ్ పైనే..

ఎన్ని బాక్సాఫీస్ హిట్స్ అందుకున్నా కూడా నటుడిగా ప్రూవ్ చేసుకునే అవకాశం అన్నీ కథల్లో ఉండదు. ఈ విషయం మెగా హీరో వరుణ్ తేజ్ కు బాగా తెలుసు. అందుకే కాంటెంట్ ఉన్న కథలు వచ్చినప్పుడు చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాడు. గతంలో గద్దల కొండ గణేష్ టైమ్ లో అతను నటించిన విధానం బాగా హైలెట్ అయ్యింది. ఆ తరువాత మాస్ కథలకు అనుకోకుండా దూరమైన వరుణ్ ఇప్పుడు మట్కా సినిమాతో ఫుల్ ట్రీట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. వరుణ్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో బిగ్ హిట్ అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. కరుణ కుమార్ దర్శకత్వంలో, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ – వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో భారీ స్థాయిలో తెరకెక్కిన "మట్కా" సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ట్రైలర్ మరియు టీజర్ విడుదలైన క్షణంలోనే సోషల్ మీడియాలో ట్రెండింగ్ టాపిక్‌గా మారాయి. ఇక వరుణ్ తేజ్ గత చిత్రాల్లో ఈ స్థాయిలో క్రేజ్ పొందిన చిత్రం మరొకటి లేదని చెప్పాలి. ముఖ్యంగా, వరుణ్ తేజ్ మట్కా వాసు క్యారెక్టర్ ఇందులో అనేక వయసుల్లో కనిపించబోతున్నట్లు ట్రైలర్‌లోని సన్నివేశాలు చూపించాయి. ఇందులో వివిధ వయసుల క్రమంలో వరుణ్ తన డబ్బింగ్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఒక పేద స్థాయి యువకునిగా ఉన్నప్పుడు ఎలా డబ్బింగ్ చెప్తే బావుంటుంది, ఆ తర్వాత అతను ఉన్నత స్థాయికి చేరుకునే ప్రాసెస్‌లో డబ్బింగ్ శబ్దం ఎలా ఉండాలి.. అనే పాయింట్స్ ను చాలా జాగ్రత్తగా డీల్ చేశారు. చివరగా, నగరాన్ని పాలించే స్థాయికి చేరుకున్న వృద్ధుడిగా కనిపించే సమయంలోనూ అతను తన డబ్బింగ్‌ను మరింత పర్యవేక్షిస్తూ మార్చుకోవడం జరిగిందట. కేవలం డబ్బింగ్‌లోనే కాదు, తన పాత్రకు తగిన విధంగా దుస్తులు, శరీర భాష, ముఖభావాలను సైతం వరుణ్ తేజ్ పూర్తి శ్రద్ధతో మార్చుకోవడం జరిగింది. ఒక పేద యువకునిగా కనిపించే సమయంలో మట్కా వాసు పాత్రలో వరుణ్ తన స్వరంలో స్వల్ప మార్పులు చేశారు. అలాగే, వ్యక్తిత్వం పెరుగుతూనే ఆ పాత్రకు తగ్గట్లు శరీర భాష, అభినయాన్ని కూడా తీర్చిదిద్దుతూ, ఆ పాత్రను సంపూర్ణంగా ప్రాణం పోశాడని అర్థమవుతుంది. వివిధ వయసులలో నటించడం మాత్రమే కాకుండా, వాటి డబ్బింగ్‌కు కూడా విభిన్నమైన మాడ్యులేషన్స్ అవసరమవుతాయి. ఈ క్రియేటివిటీకి తగిన విధంగా వరుణ్ తేజ్ చేసిన కృషి ఇప్పుడు ఇండస్ట్రీలో అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఇండస్ట్రీలోని ప్రముఖులు కూడా అతని కష్టాన్ని చూసి "ఇది వరుణ్ తేజ్ కెరీర్‌లోనే బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవుతుందని" అంటున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అతని అభినయం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ముఖ్యంగా, మట్కా వాసు పాత్రలో మూడు విభిన్న వయసుల భిన్నతను చూపించడం ద్వారా వరుణ్ తేజ్ తన నటనలో కొత్త గంభీరతను ఆవిష్కరించారు. ఇదే విషయం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ప్రేక్షకులు ఆ పాత్రలో వరుణ్ తేజ్ ఎలా మెరవబోతున్నాడో చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

